వంగపల్లికి రాని ఆర్టీసీ బస్సులు

- హైదరాబాద్‌-వరంగల్‌ హైవే నుంచి గ్రామంలోకి వచ్చే కూడలి వద్ద స్టాపర్ల ఏర్పాటు
- బైపాస్‌ మీదుగా వెళ్తున్న వాహనాలు
- ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు


వంగపల్లి కూడలి వద్ద బైపాస్‌పై ఏర్పాటు చేసిన స్టాపర్లు


హైవేపై ఏర్పాటు చేసిన స్టాపర్లు తొలగించాలని రాస్తారోకో చేస్తున్న గ్రామస్తులు (ఫైల్‌)

యాదగిరిగుట్ట రూరల్‌: మండలంలోని వంగపల్లి గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు రావడం లేదు. హైదరాబాద్‌-వరంగల్‌ ప్రధాన జాతీయ రహదారి మధ్యలో ఉన్న వంగపల్లి గ్రామం మీదుగా వెళ్తున్న బైపాస్‌రోడ్డుపై గ్రామానికి వచ్చే కూడలి వద్ద అధికారులు స్టాపర్లను ఏర్పాటు చేశారు. దీంతో వరంగల్‌ నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాలు బైపాస్‌ మీదుగా భువనగిరి, హైదరాబాద్‌కు వెళ్తున్నాయి. దీంతో గ్రామంలోకి ఆర్టీసీ బస్సులు రావడం లేదు. నిత్యం కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, వివిధ పనుల నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్రానికి వెళ్లే ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. గ్రామం నుంచి కిలోమీటర్‌ నడిచి బైపాస్‌ వద్ద బస్సులను ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంది. రాత్రి వేళల్లో బైపాస్‌ మీదనే ప్రయాణికులను దింపుతుండడంతో ఇంటికి చేరుకునేందుకు ఇబ్బందులు తప్పడం లేదు.

రాంగ్‌ రూట్‌లో ప్రయాణం..

హైవే నుంచి గ్రామంలోనికి వచ్చే కూడలి వద్ద స్టాపర్లు ఏర్పాటు చేయడంతో గ్రామంలోకి రావడానికి వాహనదారులు రెండు కిలోమీటర్లు వెళ్లి యూటర్న్‌ తీసుకోవాల్సి వస్తోంది. దీంతో గ్రామానికి వచ్చే వాహనదారులు రాంగ్‌ రూట్‌ల్లోనే ప్రయాణిస్తున్నారు. కొంత మంది స్టాపర్ల మధ్య నుంచి రాకపోకలు సాగిస్తున్నారు దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్టాపర్లను తొలగించాలని అధికారులకు విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని పలువురు వాపోతున్నారు. అధికారులు స్పందించి బైపాస్‌పై ఏర్పాటు చేసిన స్టాపర్లు తొలగించి గ్రామం మీదుగా బస్సులు వెళ్లే ఏర్పాట్లు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



గ్రామం లోపలి నుంచి బస్సులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. బస్సులు బైపాస్‌ నుంచే భువనగి రి మీదుగా హైదరాబాద్‌కు వెళ్తున్నాయి. ప్రతీ రోజు కాలేజీకి వెళ్లాలంటే ఒక కిలోమీటర్‌ నడుచుకుంటూ వచ్చి బైపాస్‌ మీద బస్సు ఎక్కుతున్నాం. అధికారులు స్పందించి స్టాపర్లను తొలగించి బస్సులను గ్రామం లోనికి వచ్చేలా ఏర్పాటు చేయాలని కోరుతున్నాం.

– కానుగు రామ్‌చరణ్‌, ఇంటర్‌ విద్యార్థి, వంగపల్లి

బస్సులు రావడం లేదు



వంగపల్లి గ్రామం లోనికి బస్సులు, ఇతర ప్రైవేటు వాహనాలు రాకుండా బైపాస్‌ మీద అడ్డుగా ఏర్పాటు చేసిన స్టాపర్లను వెంటనే తొలగించాలి. స్టాపర్లు ఏర్పాటు చేయడంతో ఆర్టీసీ బస్సులు రావడం లేదు. కిలోమీటర్‌ నడిచి బైపాస్‌ వద్ద బస్సులు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది.

– చంద్రగాని జహంగీర్‌ గౌడ్‌, మాజీ సర్పంచ్‌, వంగపల్లి

మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ప్రభుత్వ విప్‌ బీర్ల అయిలయ్య


మల్లాపురం చెరువులో చేప పిల్లలను విడుదల చేస్తున్న ప్రభుత్వ విప్‌ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్‌: మత్స్యకారుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్‌ బీర్ల అయిలయ్య, ఫిషరింగ్‌ కో ఆపరేటివ్‌ సొసైటీస్‌ ఫెడరేషన్‌ చైర్మన్‌ మెట్టు సాయి కుమార్‌లు అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లాపురం, వంగపల్లి, కాచారం, సాధువెల్లి గ్రామాల్లో ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వం కులవృత్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ వంద శాతం రాయితీతో చేపల పెంపకాన్ని ప్రోత్సహిస్తుందన్నారు. మండలంలోని ప్రతీ చెరువు గోదావరి జలాలతో కళకళలాడుతుందన్నారు. చేపలను పట్టుకోవడానికి, వలలు, కోల్డ్‌స్టోరేజి బాక్సులు రాయితీపై ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్‌ గౌడ్‌, మంగ సత్యనారాయణ, ఎస్సీ సెల్‌ మండల అధ్యక్షులు గోపి శ్రీనివాస్‌, శిఖ అరవింద్‌ గౌడ్‌, గుర్రం బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా : ఎమ్మెల్యే


వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

మోత్కూరు : మండలంలోని పాటిమట్ల గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మందుల సామేల్‌ అన్నారు. శుక్రవారం పాటిమట్ల గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పలు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. గ్రామంలోని 98 దళిత కుటుంబాలను జనాభా లెక్కల్లో చేర్పిస్తామని హామీ ఇచ్చారు. మల్లన్నసాగర్‌ నీటిని మోత్కూరు, అడ్డగూడూరు ప్రాంతాలకు అందించే విధంగా చర్య తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్‌, సింగిల్‌విండో చైర్మన్‌ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ బొల్లెపల్లి వెంకటయ్య, గుండా వెంకటయ్య పాల్గొన్నారు. మోత్కూరు బిక్కేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ముదిరాజ్‌ సంఘం నాయకుడు బండారు చిరంజీవి వినతి పత్రం అందజేశారు.

క్లుప్తంగా

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

భువనగిరి : పట్టణంలోని శివాలయం రోడ్డు, తాతానగర్‌, శిల్ప హోటల్‌ వెనుక భాగంలో శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌ పట్టణ ఏఈ సాయికృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌ చౌరస్తా నుంచి జిల్లా కేంద్ర ఆస్పత్రి ఎదురుగా ఉన్న తాతానగర్‌ రోడ్డు వరకు 33 కేవీ టవర్స్‌కు లైన్‌ షిఫ్టింగ్‌ పనుల కారణంగా విద్యుత్‌ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. విద్యుత్‌ వినియోగదారులు గమనించి సహకరించాలన్నారు.

గంధం ఊరేగింపు

భువనగిరిటౌన్‌ : పట్టణంలోని చెరువు కట్ట వద్ద గల హజ్రత్‌ ఉజలే షా గంధం ఊరేగింపును శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జలీల్‌ పుర నుంచి హైదరాబాద్‌ చౌరస్తా నుంచి దర్గా వద్ద వరకు ఊరేగింపు కొనసాగించారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి గంధం, పూల చాదర్‌ సమర్పించారు.

వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలి


అవగాహన కల్పిస్తున్న డాక్టర్‌ రామకృష్ణ

వలిగొండ : వ్యాక్సినేషన్‌పై అవగాహన కల్పించాలని జిల్లా ఇమ్యునైజేషన్‌ అధికారి డాక్టర్‌ రామకృష్ణ అన్నారు. మండలంలోని వర్కట్‌పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాక్సినేషన్‌ చేయడానికి ఆరోగ్యసిబ్బందికి శిక్షణ అందించాలని, వాక్సిన్‌ నిల్వలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, డాక్టర్‌ జ్యోతి,సుకన్య రెడ్డి, రమణ, రాధిక, రాజేష్‌, స్టాఫ్‌ నర్సులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పిస్టల్‌ షూటింగ్‌ పోటీలకు ఎంపిక


తప్పెట పవన్‌

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దరావులపల్లికి చెందిన తప్పెట పవన్‌ అనే విద్యార్థి పిస్టల్‌ షూటింగ్‌ అండర్‌ -17 విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 15న కోదాడలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి రైఫిల్‌ మరియు పిస్టల్‌ షూటింగ్‌ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో పవన్‌ మొదటి స్థానంలో నిలిచాడు. పవన్‌ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

నూతన కమిటీ ఎన్నిక

భువనగిరి రూరల్‌ : మండలంలోని వీరవెల్లి గ్రామంలో శుక్రవారం బీరప్ప గొర్ల పెంపకం దారుల సహకార సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. సహకార సంఘం అధ్యక్షుడిగా దయ్యాల మహేష్‌ , ఉపాధ్యక్షుడిగా రేగు మహేష్‌, కార్యదర్శిగా తోటకూర అశోక్‌, డైరెక్టర్లుగా మోటే ఉప్పలయ్య, రేగు అండాలు, రేగు సుగుణమ్మ, జట్ట శ్రీనివాస్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సహకార సంఘం సభ్యులు రేగు బీరప్ప, రేగు ఇస్తారి, అంజయ్య, వెంకటేష్‌, రవీందర్‌ పాల్గొన్నారు.

శాసనసభ స్పీకర్‌ను కలిసిన నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణానికి చెందిన పలువురు కాంగ్రెస్‌ నాయకులు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్‌ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా పోచంపల్లి ఇక్కత్‌ పరిశ్రమ ప్రాముఖ్యత, చేనేత కార్మికుల సమస్యలను వివరించారు. ఆయనను కలిసిన వారిలో కాంగ్రెస్‌ పార్టీ జిల్లా నాయకుడు ఉపనూతుల వెంకటేశం, పోచంపల్లి అర్బన్‌బ్యాంకు మాజీ వైస్‌ చైర్మన్‌ సూరెపల్లి రమేశ్‌ తదితరులు ఉన్నారు.

కేటీఆర్‌ను కలిసిన బీఆర్‌ఎస్‌ నాయకులు

వలిగొండ : మండలంలోని ఎం. తుర్కపల్లికి చెందిన బీఆర్‌ఎస్‌ నాయకులు శుక్రవారం మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర సమితి వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో తుమ్మల వెంకట్‌ రెడ్డి, ఎడ్ల నిరంజన్‌ రెడ్డి, బట్టు దాసు, వెల్మకన్నె వెంకటేష్‌ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు


విద్యార్థులకు మందులు పంపిణీ చేస్తున్న వైద్యులు

చౌటుప్పల్‌ రూరల్‌: మండలంలోని స్వాముల వారి లింగోటం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం దివీస్‌ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తంరెడ్డి, ఉమా, దివీస్‌ ప్రతినిధులు సాయికృష్ణ, వంశీకృష్ణ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి


చౌటుప్పల్‌ : సమావేశంలో మాట్లాడుతున్న బోయ రామచంద్రం

ఆలేరురూరల్‌ : ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని ఎమ్మార్పీఎస్‌ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి కందుల శంకర్‌ డిమాండ్‌ చేశారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానిక రహదారి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ తీర్పు 59 కులాల న్యాయబద్ధమైన పోరాటాల ఫలితమన్నారు. ఎస్సీ కులాలకు న్యాయం చేయాలన్నారు. శనివారం నల్గొండలో నిర్వహించనున్న ఎస్సీ వర్గీకరణ మహాసభకు ఎస్సీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు బక్క రాంప్రసాద్‌, అయిలయ్య, నాయకులు సంగి స్వామి, బైరపాక నాగరాజు, బెంజమన్‌, గ్యార ఎల్లయ్య, కేశవులు, సోమయ్య, నర్సింగరావు, సుధాకర్‌, నరేష్‌, సుధాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

చౌటుప్పల్‌ : నల్లగొండలో శనివారం నిర్వహించనున్న మాదిగ ఆత్మీయ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని చౌటుప్పల్‌ అంబేద్కర్‌ ట్రస్ట్‌ చైర్మన్‌ బోయ రామచంద్రం అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును తక్షణమే అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. అందులో బాగంగా నిర్వహిస్తున్న సమ్మేళనానికి మాదిగ, ఉప కులాల నుండి పెద్ద ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్‌ జిల్లా ప్రధానకార్యదర్శి బోయ లింగస్వామి, నాయకులు బోయ దేవేందర్‌, ఊదరి వెంకటేష్‌, పస్తం గంగరాములు, ఆరుట్ల లింగస్వామి, బోయ గణేష్‌, తూర్పింటి రవి, సుక్క అర్జున్‌, దొనకొండ కృష్ణ, ఊదరి నర్సింహ, గ్యార సుధాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

మహా సభలను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్‌ : చౌటుప్పల్‌ పట్టణంలో డిసెంబర్‌ 15,16,17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చా రు. శుక్రవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కమిటీ సభ్యుడు దయ్యాల నర్సింహ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్‌, అన్నంపట్ల కృష్ణ , కొండమడుగు నాగమణి, పాండాల మైసయ్య , మోటే ఎల్లయ్య , వెంకటేష్‌ , కొండపురం యాదగిరి, బాల్‌ నరసింహ పాల్గొన్నారు.

మహాసభలకు తరలిరావాలి

వలిగొండ : చౌటుప్పల్‌లో డిసెంబర్‌ 15,16,17 తేదీల్లో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మహాసభలకు తరలిరావాలని పీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య, సిరిపంగి స్వామి, సురేందర్‌, మెరుగు వెంకటేశం,కూర శ్రీనివాస్‌, వాకిటి వెంకట రెడ్డి, సత్తిరెడ్డి, గోపాల్‌,చీర్క శ్రీశైలం రెడ్డి, కొండే కిష్టయ్య, దుబ్బ లింగం, సురేష్‌ పాల్గొన్నారు.

ఇంటింటికీ సీపీఎం

మోత్కూరు : మున్సిపల్‌ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్‌ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, మెతుకు అంజయ్య, మల్లేష్‌ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డికి నివాళి


యాదగిరిగుట్ట : గుర్రం యాదగిరిరెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

యాదగిరిగుట్ట: పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో స్వాతంత్ర సమరయోధుడు, మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరిరెడ్డి చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణ, మహిళా సమైక్య జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ, సీపీఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్‌, పేరబోయిన పెంటయ్య, పేరబోయిన మహేందర్‌, గోపగాని రాజు, మండల కార్యవర్గ సభ్యుడు పేరబోయిన బంగారు, మహిళా సమాఖ్య కార్యదర్శి ఆరే పుష్ప, అనంతుల నరసింహ, మద్దూర్‌ భాగ్యమ్మ, రావుల విజయలక్ష్మి పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరి రెడ్డి వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో యానాల దామోదర్‌ రెడ్డి, పోలేపాక యాదయ్య, సాయికుమార్‌, రవీందర్‌, లక్ష్మీనారాయణ, సుదర్శన్‌, వెంకటేశం, నర్సింహ, గోరయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్‌ కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో రామన్నపేట మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్‌, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జిట్టా రాములు, పోచం కన్నయ్య, వెంకటేషం, గొలుసుల యాదగిరి, లక్ష్మీనర్సయ్య, నిలిగొండ అశోక్‌, కడమంచి వీరస్వామి, ఉప్పలయ్య, అంజయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతి శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, శివరాత్రి సమ్మయ్య, బాలగోని మల్లయ్య, కడమంచి జగన్నాదం, భగవంతం , వీరమల్ల ముత్తయ్య, వెంకటయ్య, రామచంద్రం, పర్సా సుదర్శన్‌, రచ్చ యాదగిరి, కృష్ణ, పల్లె మల్లేష్‌ తదితరులు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, రామన్నపేట మాజీ శాసన సభ్యుడు గుర్రం యాదగిరిరెడ్డి వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, గడ్డమీది పాండరి, సత్యనారాయణచారి, కృష్ణారెడ్డి, అయిలయ్య, గోపాల్‌, ఆంద్రయ్య, స్వామి, చంద్రయ్య, కృష్ణహరి పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ఆరోపణలు

భువనగిరి రూరల్‌ : కాంగ్రెస్‌ పాలనలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చేసి ఓర్వలేకనే బీఆర్‌ఎస్‌ నాయకులు ఆరోపణలు చేస్తున్నారని కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. భువనగిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్‌ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ పదేళ్ల బీఆర్‌ఎస్‌ పాలనలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యమన్నారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌ వర్కింగ్‌ మండల ప్రెసిడెంట్‌ పాశంశివానంద్‌, ఫకీర్‌ కొండల్‌ రెడ్డి, నానం కృష్ణ గౌడ్‌, కనుకుంట్ల బాబురావు, నరాల వెంకటేష్‌ యాదవ్‌ పాల్గొన్నారు.

సామూహిక వనభోజనాలు


వన భోజనాలు చేస్తున్న గాంధీనగర్‌ కాలనీ వాసులు

వలిగొండ : కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండలకేంద్రంలోని గాంధీనగర్‌ కాలనీ వాసులు శుక్రవారం సామూహిక వనభోజనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపర్తి బాలచారి, బొడిగె దశరథ, పున్న ఆంజనేయులు, దోగిపర్తి సంతోష్‌, చెరుకు చంద్రయ్య, గంజి నారాయణ, అప్పిశెట్టి నరేందర్‌, కీర్తి సోమేష్‌, ఎగ్గే రాజు, నామాల జగన్‌, డాక్టర్‌ వెంకటేశం, బొమ్మగాని వెంకటేశం, రాపోలు శ్రీనివాస్‌, అప్పిశెట్టి సంతోష్‌, రవి, గంజి వెంకటేశం, రచ్చ సంతోష్‌, నరసింహ పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌ రెడ్డికి ప్రజలే గుణపాఠం చెప్పాలి


మాట్లాడుతున్న దూడల భిక్షంగౌడ్‌

చౌటుప్పల్‌ : ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ కేంద్ర మంత్రులను వ్యక్తిగతంగా దూషిస్తున్న సీఎం రేవంత్‌రెడ్డికి ప్రజలే గుణపాఠం చెప్పాలని బీజేపీ మునుగోడు అసెంబ్లీ కన్వీనర్‌ దూడల భిక్షంగౌడ్‌ అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇచ్చిన హామీలను అమలు చేయడం చేతగాక బ్లాక్‌ మెయిల్‌ రాజకీయాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. సీఎం యాస, భాష కారణంగా కాంగ్రెస్‌ పార్టీ కార్యకర్తలు సైతం ప్రజల వద్దకు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ సమావేశంలో నాయకులు గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, కంచర్ల గోవర్ధన్‌ రెడ్డి, చినుకని మల్లేష్‌, కైరంకొండ అశోక్‌, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, పబ్బు వంశీ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గం



ప్రవచనాలను వినిపిస్తున్న సంపూర్ణానందగిరి స్వామి, శ్రీప్రకాశనంద సరస్వతీ స్వామి

భూదాన్‌పోచంపల్లి : ఆధ్యాత్మిక చింతనతో సన్మార్గంలో పయనించొచ్చని శ్రీలలితాంబిక సుపీఠం సంస్థాపకులు శ్రీ సంపూర్ణానందగిరి స్వామి, కృష్ణా జిల్లా పెనమలూరు జ్ఞాన సరస్వతీ పీఠం శ్రీ ప్రకాశానంద సరస్వతీ అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని ఆధ్యాత్మిక భక్త సమాజం పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీమార్కండేశ్వరస్వామి దేవాలయంలో ఆత్మజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక జ్ఞానమనేది కులం, దేశం, ప్రాంతానికి పరిమితం కాదన్నారు. కార్యక్రమంలో మార్కండేయ దేవాలయ కమిటీ అధ్యక్షుడు సీత సత్యనారాయణ, శ్రీ అధ్యాత్మిక భక్త సమాజం అధ్యక్షుడు భారత పురుషోత్తం, కటకం తుకారాం, చక్రాల నర్సింహ, అశోక్‌, సుంకి వెంకటేశం, నాగేశ్వర్‌, సీత రాములు, గంజి బాలయ్య, గోవర్ధన్‌, రవీందర్‌, రుద్ర వెంకటయ్య, నర్సింహ, యాదగిరి, బొమ్మ పాండు, కొంక వీరేశం పాల్గొన్నారు.

విద్యారంగాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వం


మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు రాజు

చౌటుప్పల్‌ : ప్రభుత్వం విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని అరవిందో జూనియర్‌ కళాశాలలో శుక్రవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ నిధులు విడుదల చేయకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో తీగుళ్ల శ్రీనివాస్‌, శ్రావణ్‌, అజయ్‌, సంతు, బన్ని, శిరీష, పల్లవి, రాధిక తదితరులు పాల్గొన్నారు.

శనగ విత్తనాల పంపిణీ

మోత్కూరు : మోత్కూరు వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్‌ మమత చేతుల మీదుగా రైతులకు శనగ విత్తనాల సంచులను పంపిణీ కార్యక్రమంలో ఏఓ వడ్డేమాను కీర్తి, వ్యవసాయ విస్తరణ అధికారి తుంగ గోపినాథ్‌, కల్పన, సోమయ్య పాల్గొన్నారు.

మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

చౌటుప్పల్‌ రూరల్‌: మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ట్రాఫిక్‌ రిజర్వ్‌ ఇన్‌స్పెక్టర్‌ వెంకటేశ్వర్లు అన్నారు. చౌటుప్పల్‌ మండలం పంతంగి టోల్‌ప్లాజా వద్ద శుక్రవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా డ్రంక్‌ అండ్‌ డ్రైవ్‌ టెస్టులు నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపితే ప్రమాదాలు చోటు చేసుకుంటాయన్నారు. సరైన ధ్రువ పత్రాలు లేకుండా వాహనాలు నడపొద్దన్నారు. ఈ తనిఖీల్లో ఎస్‌ఐ యాదయ్య, ఏఎస్‌ఐలు శ్రీనివాస్‌, ఆంజనేయులు, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

మోత్కూరు : మోత్కూరు మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి రాజకీయ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం అడిషనల్‌ కలెక్టర్‌ కె.గంగాధర్‌కు వినతి పత్రం అందజేశారు ఆయన వెంట నాయకులు పాలడుగు సాయి, విగ్నేష్‌, సాయికుమార్‌ పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

బీబీనగర్‌: మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో శనివారం స్థానిక ఎమ్‌ఎస్‌ఎన్‌ ల్యాబొరేటరీ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పరిశ్రమ హెచ్‌ఆర్‌ వెంకటరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సంక్షిప్త సమాచారం

అనాథాశ్రమంలో వైద్యశిబిరం

చౌటుప్పల్‌ : పట్టణ కేంద్రంలోని అమ్మనాన్న అనాథాశ్రమంలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్‌ చింతకింది కాటంరాజు, వైద్యులు శివకుమార్‌, సౌజన్య, ఆశ్రమ నిర్వాహకుడు గట్టు శంకర్‌, ఆరోగ్యసిబ్బంది సత్యనారాయణ, కమలాకర్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్‌, పద్మ, కళావతి పాల్గొన్నారు.

చేప పిల్లలు పంపిణీ చేయాలి

భువనగిరిటౌన్‌ : చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కోరుతూ శుక్రవారం జిల్లా మత్స్య శాఖ సహకార సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. జిల్లావ్యాప్తంగా 400 చెరువుల్లో ఇంత వరకు చేప పిల్లలు పోయలేదన్నారు. ఈ కార్యక్రమంలో పాశం సంజయ్‌బాబు, శ్రీశైలం, రాములు తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

భువనగిరిటౌన్‌ : మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డుకు చెందిన ఎండీ జహంగీర్‌కు సీఎం రిలీఫ్‌ ఫండ్‌ నుంచి మంజూరైన రూ.60వేల చెక్కును శుక్రవారం కౌన్సిలర్‌ తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్‌ అందజేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

మోత్కూరు : మోత్కూరులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఆర్టీసీ బస్‌ డిపో ఏర్పాటు చేయాలని బీసీ రిజర్వేషన్‌ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్‌ గౌడ్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. శుక్రవారం మోత్కూరులోని బస్టాండ్‌ ఆవరణలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కలిమెల నర్సయ్య, నాయకులు అర్థప్రతాప్‌రెడ్డి, సత్యనారాయణచారి, మహేందర్‌, రఘుపతి, మధు పాల్గొన్నారు.

ఇంటిని కూల్చిన వారిపై చర్య తీసుకోవాలి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఎరుకలి కుతాటి యాదగిరి ఇంటిని కూల్చివేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఆదివాసి ఎరుకలి సంఘం జిల్లా అధ్యక్షుడు కుతాడి సురేశ్‌ అన్నారు. శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులు యాదగిరి, హేమలతతో కలిసి విలేకరులతో మాట్లాడుతూ గ్రామానికి చెందిన కట్టా శేఖర్‌రెడ్డి జేసీబీతో ఇంటిని కూల్చివేశారన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్‌ దేవరాయ కుమార్‌, ఈదయ్య, శ్రీనివాస్‌, భాస్కర్‌, మహేశ్‌, సంతోష్‌, ఉదయ్‌, నర్సింహ ఉన్నారు.

నిరుపేద మహిళలకు చీరల పంపిణీ

అడ్డగూడూరు : కానుకమాతా మహోత్సవాల్లో మండల పరిధిలోని గోవిందాపురం గ్రామంలో సెయింట్‌ ఆన్స్‌ విద్యాసంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం నిరుపేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్‌, ప్రిన్సిపాల్‌ విజయ, వంగూరి పేతురు, అనిల్‌ కుమార్‌, పడిశాల ఇంద్రమ్మ, స్వప్న, సబిత పాల్గొన్నారు.

పోస్టర్‌ ఆవిష్కరణ

సంస్థాన్‌ నారాయణపురం: హైదరాబాద్‌లో డిసెంబర్‌ 1న నిర్వహించనున్న మాలల సింహ గర్జన పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేఖ పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమితి నియోజకవర్గ సమన్వయకర్త మహేశ్వర కృష్ణయ్య, కట్ట గాలిబ్‌, రామస్వామి, మల్లేష్‌, స్వామి, బాలకృష్ణ, రమేష్‌, శ్రీనివాస్‌, నర్సింగ్‌రావు, బలరాం, సత్యనారాయణ, లింగస్వామి, బోరేష్‌, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ..

బీబీనగర్‌: డ్రగ్స్‌, గంజాయి మత్తు పదార్థాలు లేని సమాజాన్ని రూపొందించాలని కోరుతూ డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో రూపొందించిన ప్రచార పోస్టర్‌ను శుక్రవారం సీఐ ప్రభాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్‌ఐ మండల కార్యదర్శి మందకిరణ్‌, శ్రవణ్‌, వినయ్‌ తదితరులు పాల్గొన్నారు.

సదర్‌ సమ్మేళనానికి రావాలని ప్రచారం

రామన్నపేట : అఖిల భారత యాదవ మహాసభ మండలకమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించనున్న సదర్‌ సమ్మేళనానికి తరలి రావాలని కోరుతూ శుక్రవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో సంఘం నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుగుడు మల్లికార్జున్‌, జంగిలి నర్సింహయాదవ్‌, మాజీసర్పంచ్‌లు రేఖ యాదయ్య, చిల్లర కైలాసం, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, కల్లూరి నాగేష్‌, నీల ఐలయ్య, జంగిలి సత్యనారాయణ, బాతుక నరేష్‌, తీర్వాల వినయ్‌, నీల నర్సింహ పాల్గొన్నారు.

వసతి గృహాల్లో తనిఖీలు


విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న తహసీల్దార్‌ మహేందర్‌రెడ్డి, డీటీ నాగేశ్వర్‌రావు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలికల హాస్టల్‌ను శుక్రవారం రాత్రి తహసీల్దార్‌ మహేందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండిపెట్టిన భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులు పడుకోవడానికి ఉన్న వసతులు, దుప్పట్లు ఉన్నాయా లేవా అని అడిగి తెలుసుకున్నా రు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశా రు. కార్యక్రమంలో డిప్యూటీ తహ సీల్దార్‌ నాగేశ్వర్‌రావు, ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, వార్డెన్‌ చంద్రకళ ఉన్నారు.

వలిగొండ : మండలంలోని లోతుకుంటలో గల కస్తూరిబాగాంధీ బాలికల పాఠశాలను తహసీల్దార్‌ శ్రీనివాస్‌ రెడ్డి శుక్రవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల వంటగదిని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. 280 మంది విద్యార్థినులకు కేవలం 9 స్నానపు గదులు, 9 మూత్రశాలలు మాత్రమే ఉండడంతో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు తహసీల్దార్‌ దృష్టికి తీసుకొచ్చారు.

విద్యార్థిని చదువుకు చేయూత


విద్యార్థిని తల్లికి చెక్కు ఇస్తున్న మున్సిపల్‌ చైర్మన్‌

చౌటుప్పల్‌ : ఉన్నత చదువులు చదివేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామానికి చెందిన ఏనుగు నేహారెడ్డికి ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌ రెడ్డి ఆర్థిక చేయూతనందించారు. ఎమ్మెల్యే సమకూర్చిన రూ.50వేల చెక్కును శుక్రవారం మున్సిపల్‌ చైర్మన్‌ వెన్‌రెడ్డి రాజు విద్యార్థిని తల్లి ఏనుగు అనితకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ వైస్‌చైర్మన్‌ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు మంజుల, సైదులుగౌడ్‌, లక్ష్మణ్‌, శ్రీనివాస్‌రెడ్డి, రాంరెడ్డి, బాలకృష్ణ, ఆకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.